యోగాతో అందం. ఆరోగ్యం..

జిల్లా వ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు

యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని.. శ్వాస, వ్యాయామాలతో కూడిన అభ్యాసమని యోగా గురువులు, శిక్షకులు పేర్కొన్నారు. నిత్యం యోగా చేయడం అందం, ఆరోగ్యం, శరీరానికి, మనసుకు ఎంతో మంచిదని అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో శనివారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు, శిక్షకులు యోగా విశిష్టత గురించి వివరించారు. మనుషుల్లోని ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. నిరాశ, నిస్పృహల నుంచి కూడా మనుషులను బయటపడేలా చేస్తుందని వివరించారు. యోగా అనేది దేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసమని విశదీకరించారు. కాగా, జిల్లాలోని అన్ని కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల్లో యోగా కార్యక్రమాలు జరిగాయి. - నమస్తే నెట్‌వర్క్, జూన్ 21

ఖమ్మంసిటీ: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అదనపు కలెక్టర్, మేయర్

సత్తుపల్లి: గంగారం బెటాలియన్‌లో యోగా చేస్తున్న సిబ్బంది

రఘునాథపాలెం: యోగా అసనాలు చేస్తున్న ఎంపీ రఘురామిరెడ్డి

ముదిగొండ: యోగాచేస్తున్న వైద్య సిబ్బంది

ఖమ్మం రూరల్: యోగా అసనాలు చేస్తున్న ఖైదీలు

సత్తుపల్లిలో..

తల్లాడలో..

రఘునాథపాలెం: బ్లూమింగ్ మైండ్స్ స్కూల్‌లో

బీఆర్ఎస్ మైనార్టీ నేత అబ్బాస్ మృతి

పాడె మోసి అభిమానాన్ని చాటుకున్న పువ్వాడ అజయ్
నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

అబ్బాస్ పాడె మోస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

అబ్బాస్ భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న తాతా మధు

ఖమ్మం, జూన్ 21: బీఆర్ఎస్ మైనార్టీ యువ నాయకుడు షేక్ అబ్బాస్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతిచెందారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు ముఖ్య అనుచరుడిగా ఉన్న అబ్బాస్ అకస్మాత్తుగా మృతిచెందడంతో నాగరాజు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. పలు డివిజన్‌లకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గట్టయ్యసెంటర్‌లోని అబ్బాస్ గృహానికి వెళ్లి నివాళులు అర్పించారు. అబ్బాస్ మృతి విషయం తెలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకొని అబ్బాస్(జనాజ) పాడె మోసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అబ్బాస్ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అబ్బాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అబ్బాస్ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జీసీ కృష్ణ, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కర్నాటి కృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, నిర్మల హృదయ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, అడ్వకేట్, జేపీసీ నాయకులు బిచ్చల తిరుమలరావు, శ్రీరక్షా హాస్పిటల్ ఎండీ గోంగూర వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, మక్బూల్, పల్లా రోస్ లీనా, దాదే అమృత, బుర్రి వెంకట్, నాగండ్ల కోటి, కూరాకుల వలరాజు, పైడిపల్లి సత్యనారాయణ, షౌకత్ అలీ, రుద్రగాని ఉపేందర్, ముక్కాల రాజేష్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, పాలడుగు పాపారావు, బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

తల్లాడ, జూన్ 21: ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన దురిశెట్టి అనుదీప్‌ను శనివారం తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్రాక్ష నర్సింహాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులు కలిసి పుష్పగుచ్ఛం అందజేపి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, తాటికొండ కృష్ణ, గంటల వెంకటాచారి, ఇందోజు రవి, కొక్కొండ సత్యం, మల్లెల వెంకటాచారి, రుద్రాక్ష రామకృష్ణచారి, సత్తెనపల్లి లక్ష్మణాచారి, వీరభద్రచారి, తాటికొండ వెంకటేశ్వర్లు, నరేశ్ ఉన్నారు.

రేపు ఖమ్మంలో ఒలంపిక్ రన్

ఖమ్మం సిటీ, జూన్ 21 : రాష్ట్ర క్రీడా శాఖ ఆదేశానుసారం అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో ఒలంపిక్ రన్ నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో తుంబూరు సునీల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6:30 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్‌బండ్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ షఫీ,** S/o: **నాగుల్ మీరా, వయస్సు :** 22సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం.1-154/42, కొణిజర్ల గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : డిస్ట్రిక్ట్ రిజిష్ట్రేషన్ వైరా సబ్ రిజిష్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, కొణిజర్ల గ్రామ రెవిన్యూ పరిధి, కొణిజర్ల గ్రామపంచాయితీ రికార్డులో చేరిన ఇ.నెం. 1-230, ఆసెస్మెంట్ నెం. 249 గల గృహ సహిత నివేశన స్థల విస్తీర్ణం 111-34, ఇందుకు సరియగు చ॥మీ॥ 93-09 అందుగల ఆర్.సి.సి. గృహ నిర్మాణ వైశాల్యము 365-72 చ॥అడుగులు మరియు ఎ.సి.సి. గృహ, బాత్‌రూంతో సహా మొత్తం నిర్మాణ వైశాల్యము 106-85 చ॥అడుగుల గల అట్టి గృహము యొక్క వయస్సు 30 సం॥రాలు, గృహమునకు వార్షిక అద్దె రూ. 15,000/-లు **డాక్యుమెంట్ నెం.1334/2025,** గల అట్టి గృహసహిత నివేశన స్థలము యొక్క ఆస్తికి హద్దులు, కొలతలు : **తూర్పు:** షేక్ నాగుల్‌మీరా గృహము - అ.18'-9''లు, **పడమర:** గ్రామ పంచాయితీ రోడ్డు - అ.25'-10''లు, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు - అ.46'-4''లు, **దక్షిణం** : షేక్ జాహీద్ గారి గృహము - అ.44'-7''లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వాడపల్లి సుకన్య,** W/o: **వేము నందీప్, వయస్సు:** 30సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** 6-61/2, కిష్టారం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాఖా, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి మున్సిపాలిటీ, అయ్యగారిపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా 9-1వ నెంబరు గల ఇంటికి ఇంటీరయర్‌గా దూరముగా వున్న ఖాళీ నివేసన స్థల సర్వే నెంబర్లు : 115/ఇ/ఇ, 171/ఉ/ఇ, 114/ఇ/ఈ, 115/ఇ/ఇ, 116/ఉ/ఈ, 171/ఉ/2, 171/ఈ/ఇ, 114/ఎ/ఇ, 114/ఈ/ఇ, 171/ఉ/ఇ, 115/ఇ/ఇ, 116/ఇ/ఇ, 116/ఇ/ఇ, 171/ఉ/ఇ, 114/ఎ/ఇ, 117/ఈ/ఇ మింజుమలె ప్లాట్ నెం. 120 దాఖలా 250 చ॥గ॥లు, **డాక్యుమెంట్ : 1541/2022,** గల నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు:**ప్లాట్ నెం. 121 దాఖలా స్థలము, ఆస్తి కొలత 45 అడుగులు, **దక్షిణము :** ప్లాట్ నెం. 119 దాఖలా స్థలము, ఆస్తి కొలత 50 అడుగులు, **పడమర:** 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 45 అడుగులు, **ఉత్తరము:** 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 50 అడుగులు.

ఇట్లు:**గంధ్ర దీనదయాళ్,** అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పెండ్ల వెంకటమ్మ,** W/o: **గురువులు** అలియాస్ **చిన్న గురువులు, వయస్సు :** 39సం॥లు, **వృత్తి :** కూలీ, **నివాసం :** జీళ్ళచెరువు గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెస్సుల రిజిస్ట్రార్ మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు రెవిన్యూ, జీళ్ళచెరువు గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇ.నెం. 1-18/1 (Ass.No.35) యొక్క స్థలము విస్తీర్ణం. 100.42 చ॥గజములు లేక 83.96 చ॥మీటర్లు, అందులో నిర్మించబడిన R.C.C. Roof House వైశాల్యం. 177.02 చ॥అడుగులు మరియు A.C. Sheet Roof House వైశాల్యం. 321.05 చ॥అడుగులు (ఇన్‌క్లూడింగ్ టాయిలెట్స్), **డాక్యుమెంట్ నెం.5209/2024,** గల అట్టి ఈ దస్తావేజు స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర:** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** జి.వెంకన్న గారి ఖాళీ స్థలము, **దక్షిణం :** జి.బిక్షం గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్ Classifieds

WANTED

★ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు అనుభజ్ఞులైన JUNIOR LECTURERS ALL SUBJECTS (PG), MALE/ FEMALE WARDENS (DEGREE) కలిగిన స్టాఫ్ కావలెను. సంప్ర ॥ 9390126777 KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ఇన్‌స్పైర్‌కి నామినేషన్లు చేసుకోవాలి

ఖమ్మం అర్బన్, జూన్ 21: 2025-26 విద్యా సంవత్సరానికి గా ను ఇన్‌స్పైర్‌కు ప్రతి పాఠశాల నుంచి తప్పక 5 నామినేషన్లు చేసుకోవాలని డీఈవో సామినేని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల నుంచి 10 నుంచి 17 సంవత్సరాల మధ్య 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు నామినేషన్లు పంపించవచ్చునన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైతే రూ.10వేలు ప్రోత్సాహకంగా విద్యార్థుల ఖాతాలో జమ అవుతాయన్నారు. సెప్టెంబర్ 15వ తేదీలోపు నామినేషన్లు నమోదు చేయాలని, ఇతర వివరాలకు 9440354528 సంప్రదించాలని కోరారు.

మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణరావు

రఘునాథపాలెం, జూన్ 21: తెలంగాణ మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ మానసిక వైద్యుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావు ఎన్నిక య్యారు. శనివారం ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో జరిగిన రాష్ట్రస్థాయి మానసిక వైద్యుల సదస్సులో ఎన్నిక జరిగింది. మానసిక వైద్యుడు సౌత్ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ జార్జ్‌రెడ్డిల సమక్షంలో ఎన్నుకున్నారు. నారాయణరావును నగర ప్రముఖులు అభినందించారు.

గీతాంజలి విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

ఖమ్మం అర్బన్, జూన్ 21 : ఖమ్మం నగరంలోని గీతాంజలి విద్యార్థులు టెన్త్‌లో రాష్ట్రస్థాయిలో రాణించారని డీఈవో సామినేని సత్యనారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, పద్మ, అరుణ్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకులు

ఖమ్మం కమాన్‌బజార్, జూన్ 21 : వానకాలం పంటల పెట్టుబడుల కోసం రైతుభరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా యిచ్చిన డబ్బులను బ్యాంకు అధికారులు రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రైతుల ఖాతాలను హోల్డ్‌లో పెట్టి అడ్డుకుంటున్నారని, ఈ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

ఖమ్మం: అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉద్యమకారులు

ఖమ్మం, జూన్ 21: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఐక్యతా దివస్‌ను శనివారం జరుపుకున్నారు. శనివారం ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్‌లో గల అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని, ఐదు దశాబ్దాల పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. నాయకులు గోపగాని శంకర్ రావు, పగడాల నరేందర్, గుంతేటి వీరభద్రం, లింగనబోయిన సతీశ్, నందిగామ జానీ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి, జూన్ 21: రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జయశంకర్‌సార్ వర్ధంతిని పట్టణంలోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులతో కలిసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సృజన ప్రధాన ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, మధుసూదన్‌రాజు, బాధ్యులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, యన్నం శెట్టి వెంకటఅప్పారావు, ఐలూరి ఉమామహేశ్వరరెడ్డి, ఆళ్ల నాగబాబు, డోకుపర్తి సత్యంబాబు, షేక్ ఖాదర్, అబ్దుల్‌ఖురేష్, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, గుగులోతు కృష్ణానాయక్, వేల్పుల శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, షేక్ సైదా పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

ఖమ్మం సిటీ, జూన్ 21: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ స్థాయి నుంచి వెటరన్స్ వరకు నిర్వహించిన సెలక్షన్స్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఖమ్మం స్టేడియంలో అద్భుతమైన క్రీడా వసతులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా సాధన చేయాలన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నాటి వీరభద్రం మాట్లాడుతూ అన్నిరకాల విభాగాల్లో పాల్గొంటున్న క్రీడాకారుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో హైదరాబాద్‌లో జరుగనున్న పోటీలకు పంపిస్తామన్నారు. తొలిరోజు సబ్ జూనియర్స్ స్థాయి నుంచి పురుషుల వరకు పోటీలు కొనసాగాయి. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ వింజనంపాటి చంద్రశేఖర్, ట్రెజరర్ జట్ల శ్రీనివాసరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కమర్తపు మురళి, ప్రతినిధులు సుదర్శన్‌రావు, యుగంధర్, ఫౌండర్ డాక్టర్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

సాహిత్యంలో ధిక్కార స్వరాలు 'దాశరథి-ఆరుద్ర'

ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

ఖమ్మం అర్బన్, జూన్ 21: సామాజిక పరిమాణాలు, స్వాతంత్ర్యానంతరం దేశంలో జరిగిన మార్పులను సాహిత్య రచనల ద్వారా ధిక్కార స్వరాన్ని దాశరథి-ఆరుద్రలు తమదైన రచనా శైలిలో చైతన్యపరిచారని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. ఖమ్మం ఎస్‌ఆర్ బీజీఎన్‌ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన రెండురోజుల జాతీయ సదస్సులో శనివారం ముగిసింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాశరథి తెలంగాణ జీవన స్వరమన్నారు. ఆరుద్ర సైతం సాహిత్యం విశ్వజనీనమైనదని చాటిచెప్పారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ సంపాదకుడు కే శ్రీనివాస్, పూర్వ బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్, స్వామి రామానంద తీర్థ, ఎన్.కిశోర్‌రెడ్డి, సెంట్రల్ యూనివర్శిటీ హిస్టరీ ప్రొఫెసర్ భూక్యా భాంగ్యా, డాక్టర్ రవికుమార్, రవి మారుత్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మార్కెట్‌లో రైతులకు మేలు జరగాలి

రఘునాథపాలెం, జూన్ 21: ఖమ్మం మార్కెట్‌లో పంట ఉత్పత్తుల అమ్మకాలకు వచ్చిన రైతులకు మేలు జరిగేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేశ్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావును కోరారు. శనివారం మార్కెట్ కార్యాలయంలో వ్యాపారులు, రైతు సంఘాలు, అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నం జరగాలని సూచించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ రమేశ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు గాదె లక్ష్మీనారాయణ, మేకల శ్రీనివాసరావు, పలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అటవీశాఖ కార్యాలయంలో రక్తదానం

ఖమ్మం సిటీ, జూన్ 21 : ఫారెస్ట్ లాస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఐఎఫ్ఎస్ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమానికి డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మనిషి బతికేందుకు ఆక్సిజన్ మాదిరి రక్తం కూడా ఎంతో అవశ్యకమైనదని అన్నా రు. వ్యక్తి తన జీవితకాలంలో 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చన్నారు. తలసేమియా బాధిత పిల్లలకు నెలకు రెండు దఫాలు రక్తాన్ని ఎక్కించాల్సి ఉం టుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎఫ్‌వో హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలపై ఫిర్యాదు

తిరుమలాయపాలెం, జూన్ 21: మండలంలోని బీరోలులో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు శనివారం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేదలకు ఇళ్లు ఇవ్వకుండా ధనికులకు, ఇళ్లు ఉన్నవారికి, అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారన్నారు. బీరోలులో మంజూరైన ఇళ్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనర్హులకు మంజూరైన ఇళ్లను రద్దుచేసి అర్హులకు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు కన్నెకంటి ఎల్లమ్మ, లింగమల్ల శంతన్, దాసు భవాణి, గోపోజు భవాణి, దామళ్ల నిర్మల, కమటం జయమ్మ, రజిత, స్వప్న, ముత్తమ్మ, శైలజ, కమలమ్మ, ఉష, ఉమ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ.. ఇద్దరు మహిళలు మృతి

కారేపల్లి, జూన్ 21: ఆటోను ఆర్టీసీ బస్సు